జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISH IN HYDERABADH | సంపుటి : 01 సంచిక : 188 | SANDESHAM TIMES | గురువారం 04 - 12 - 2025 | SANDESHAM TIMES TELUGU DAILY

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.



# స్క్రబ్ టైఫస్ కేసుల నమోదుపై సీఎం సమీక్ష

**వెంటనే బారికేడ్లు తొలగించి ఆహ్లాదకర వాతావరణం కల్పించాలన్న సీఎం**

**వ్యాధిపై అవగాహన కల్పించాలన్న సీఎం చంద్రబాబు**

**వ్యాధి తీవ్రత పెరగక ముందే చికిత్స అందించాలని సూచన**

**స్క్రబ్ టైఫస్ అంటువ్యాధి కాదన్న అధికారులు**

**సచివాలయం వద్ద బారికేడ్ల ఏర్పాటుపై సీఎం ఆగ్రహం**

**ఇది కమర్షియల్ కాంప్లెక్సా? అని ప్రశ్నించిన చంద్రబాబు**

## బారికేడ్ల స్థానంలో పూలకుండీలు

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన బారికేడ్లపై ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "ఇది రాష్ట్ర సచివాలయమా? లేక కమర్షియల్ కాంప్లెక్సా?" అని ఆయన అధికారులను ప్రశ్నించారు. సచివాలయానికి వచ్చేవారికి ఇబ్బంది కలిగించేలా బారికేడ్లు ఉండటంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేయడంతో అధికారులు తక్షణమే వాటిని తొలగించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిన్న సచివాలయానికి వస్తున్న సమయంలో, పోలీసులు ప్రధాన రహదారిపై వాహనాలు, ప్రజలు రాకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. ప్రధాన రహదారికి రెండు వైపులా ప్రకటనలతో కూడిన బారికేడ్లను అడ్డుగా పెట్టడాన్ని గమనించిన సీఎం.. ఎందుకిలా చేశారని అక్కడికక్కడే అసహనం ప్రదర్శించారు. అనంతరం జరిగిన ఆర్టీజీఎస్ సమావేశంలోనూ ఈ అంశంపై ఆయన అధికారులతో చర్చించారు. పోలీసులు కేవలం ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తే సరిపోతుందని, రహదారిని పూర్తిగా

2

## హిందూ దేవుళ్ల మీద చేసిన వ్యాఖ్యలపై విమర్శలు

**ఉత్తరాదిన బీజేపీ నన్ను పాపులర్ చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్న సీఎం**

**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లు ఉంటుందని వ్యాఖ్య**

**హిందూ దేవుళ్ళ మీద చేసిన వ్యాఖ్యలపై విమర్శలు రావడంపై స్పందన**

**హిందూ మతం వంటిదే కాంగ్రెస్ అని చెప్పే క్రమంలో చెప్పినట్లు వెల్లడి**

**తెలంగాణ, సందేశం టైమ్స్ :** ఉత్తర భారతదేశంలో బీజేపీ తనను పాపులర్ చేస్తున్నందుకు సంతోషంగా



ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు పలువురు

మిగతాది 2 లో...

## రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలి

- హిందూ దేవుళ్లను అవమానించడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుందని విమర్శ....
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను గాయపరిచేలా ఉన్నాయని వ్యాఖ్య
- హిందుగాళ్లు, బొందుగాళ్లు అంటే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో గుర్తుంచుకోండని హితవు

**తెలంగాణ, సందేశం టైమ్స్ :** కాంగ్రెస్ పార్టీ హిందువులను, హిందూ దేవుళ్లను అవమానించడమే ధ్యేయంగా పెట్టుకున్నట్లు ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ దేవుళ్లను అవమానించేలా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలు గాయపరిచేలా ఉన్నాయని అన్నారు.



## ఉప ముఖ్యమంత్రి గారూ, మీకు ఇది సబబు కాదు

- అన్నదమ్ముల్లా ఉంటున్న రాష్ట్రాల మధ్య వైషమ్యాలు సరికాదన్న షర్మిల
- తెలంగాణ వారి దిష్టి తగిలిందనడం బాధాకరమని వ్యాఖ్య
- కొబ్బరి పంటకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టక దిష్టి మీదకు తోసేయడం ఏమిటని ప్రశ్న

2

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** తెలంగాణ నాయకుల దిష్టి తగలడం వల్లనే కోనసీమలో కొబ్బరితోటలు ఎండిపోయాయన్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ

## జన సైనికులకు కీలక సూచనలు

**అభివృద్ధిలో జనసేన శ్రేణులు భాగం కావాలన్న పవన్**

**గ్రామ స్థాయి నుంచి పార్లమెంట్ వరకు కమిటీల ఏర్పాటు**

**ప్రతి కమిటీలో మహిళలకు తప్పనిసరిగా ప్రాధాన్యత ఉండాలన్న పవన్**

**అంతర్గత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం ఉండాలని సూచన**



**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అభివృద్ధిలో క్రియాశీలక భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో ఆయన సమావేశమై పార్టీ

మిగతాది 2 లో...

## వలసలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి


**అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టిన జైశంకర్**

**ఆంక్షలు విధిస్తే ఆ దేశ సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశముందని వ్యాఖ్య**

**ఉద్యోగుల ప్రవాహం ఇరుదేశాలకు ప్రయోజనమన్న జైశంకర్**

**జాతీయం, సందేశం టైమ్స్ :** పశ్చిమ దేశాలలోని వలస వ్యతిరేక విధానాలపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై

మిగతాది 2 లో...



## రేవంత్ రెడ్డి హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలి

గతంలో కేసీఆర్ హిందుగాళ్లు, బొందుగాళ్లు అంటే ప్రజలు ఏ రకమైన తీర్పు ఇచ్చారో గుర్తు చేసుకోవాలని అన్నారు. తెలంగాణలో రైతులకు ఒక న్యాయం, పారిశ్రామికవేత్తలకు మరొక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కాదని పారిశ్రామికవేత్తలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు. హిల్ట్ పాలసీని హడావుడిగా తీసుకు వచ్చారని మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో ఇప్పటికే అనేక మౌలిక సమస్యలు ఉన్నాయని, ఇప్పుడు హిల్ట్ పేరుతో నగరంలో 9 వేల ఎకరాల్లో మల్టీపర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తే జరగబోయే పరిణామాలను ముఖ్యమంత్రి అంచనా వేశారా అని నిలదీశారు. హైదరాబాద్ నగరాన్ని మరో బెంగళూరుగా మార్చాలని చూస్తున్నారా అని ప్రశ్నించారు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్య కారణంగా పెట్టుబడులు వెనక్కి వెళ్లాయని గుర్తు చేశారు. ఇప్పుడు హైదరాబాద్‌ను కూడా అదే స్థితికి తీసుకురావాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో తాను ఏకైక మేధావినని గతంలో కేసీఆర్ నిర్ణయాలు తీసుకున్నారని, ఇప్పుడు మరొక మేధావి రేవంత్ రెడ్డి వచ్చారని విమర్శించారు.

## వలసలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి

ఆంక్షలను తప్పుబట్టారు. వలసలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగులపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆయా దేశాల సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశం ఉందని, వారే నష్టపోతారని హెచ్చరించారు. చాలా సందర్భాల్లో వారే ఈ సమస్యను సృష్టించారని, కాబట్టి స్వయంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిభా ప్రవాహానికి అడ్డంకులు ఏర్పరచడం సరికాదని అభిప్రాయపడ్డారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలకు, ఆయా దేశాల్లోని సంక్షోభానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. వలసలకు సంబంధించి అమెరికా, ఐరోపా దేశాల్లో ఏమైనా ఆందోళనలు ఉంటే అవి ఆ దేశాలు అమలు చేసిన దీర్ఘకాలిక విధానాల ఫలితమే అన్నారు. గత రెండు దశాబ్దాలలో ఉద్దేశపూర్వకంగా, అన్నీ తెలిసే తమ వ్యాపారాలను వ్యూహాత్మకంగా విదేశాలకు విస్తరించాయని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ఈ సమస్యకు స్వయంగా వారే పరిష్కార మార్గాలు చూపించాలని అన్నారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరు దేశాలకు ప్రయోజనమని వారు గుర్తించాలని ఆయన అన్నారు. ప్రపంచం ఆధునాతన తయారీ రంగం వైపు మళ్లుతున్న కొద్దీ, నైపుణ్యం కలిగిన ప్రతిభ అవసరం పెరుగుతుందని అన్నారు. ఏ దేశం కూడా స్వయంగా సరిపడా సంఖ్యలో నిపుణులను వేగంగా తయారు చేయలేదని అన్నారు.

## హిందూ దేవుళ్ల మీద చేసిన వ్యాఖ్యలపై విమర్శలు

కేంద్ర మంత్రులను ఆయన కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో పదేళ్లపాటు కాంగ్రెస్ ప్రభుత్వం తన నేతృత్వంలో కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. నిన్న డీసీసీ అధ్యక్షుల సమావేశంలో తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ సమాజం వంటిదే కాంగ్రెస్ పార్టీ అని అంతర్గతంగా జరిగిన కార్యక్రమంలో తాను పేర్కొన్నానని ఆయన అన్నారు. పార్టీ నేతగా ఎలా పని చేయాలనే అంశాన్ని వివరిస్తున్న క్రమంలో తాను చేసిన వ్యాఖ్యలపై విమర్శలు చేయడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ డిపాజిట్ కోల్పోయిందని, ఆ ఆవేదనతోనే తన వ్యాఖ్యలను వివాదాస్పదం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన అంశాలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. హిందూ మతంలో కోట్లాది మంది దేవతలు ఉన్నారని, వివాహం కానివారికి హనుమంతుడు, రెండు పెళ్లిళ్లు చేసుకునేవారికి మరొక దేవుడు, మద్యపానం చేసేవారికి ఇంకొక దేవుడు ఉన్నారని, అదేవిధంగా మల్లమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ వంటి దేవతలు కూడా ఉన్నారని డీసీసీ అధ్యక్షుల సమావేశంలో ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. కల్లు పోసి, కోడిని బలిచ్చే వారికి ఒక దేవుడు, పప్పన్నం తినేవారికి సైతం ఒక దేవుడు ఉన్నారని, మనకు అన్ని రకాల దేవుళ్లు ఉన్నారని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## గుడ్లూరు లో వైభవంగా జరిగిన హనుమత్ వ్రతం



**గుడ్లూరు, డిసెంబర్ 03 (సందేశం టైమ్స్):** మార్గశిర మాసం త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకొని గుడ్లూరు మండల కేంద్రంలో మిట్టపాలెం లో ఉన్నటువంటి రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి సన్నిధిలో ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద హనుమత్ దీక్షాపరుల గురుస్వామి, ఎయిర్ టెల్ చిన్న ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శేషాచార్యులు వారి కుమారుడు భరద్వాజ ల సమక్షంలో హనుమత్ దీక్షపరుల చే హనుమత్ వ్రతం,పూజా కార్యక్రమలను వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు సువర్చల ఆంజనేయ స్వామి వార్లను అలంకరించి, షోడశోపచారా పూజ,పంపా కలశ స్థాపన ఆవాహన పూజ, సహస్రనామ పూజ, సింధూరభిషేకం,అష్టోత్తర శతనామావళి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో రాజుపాలెం గ్రామానికి చెందిన హనుమత్ భక్తులు,గుడ్లూరు గ్రామానికి చెందిన హనుమత్ భక్తులు పాల్గొని స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజ సందర్భంగా స్వామియే శరణం ఆంజనేయ అనే శరణు ఘోషతో ఆలయ ప్రాంతం మారుమోగిపోయింది. కార్యక్రమం అనంతరం అర్చక స్వాములు భక్తులకు, దీక్షపరులకు తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరుకు చెందినటువంటి హనుమత్ దీక్షపరులు ఎయిర్ టెల్ చిన్న,చుండూరి హరిబాబు,కర్పూరపు మాలకొండయ్య, హనుమత్ దీక్షపరులు, ఆంజనేయ స్వామి భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు చర్యలు తీసుకోండి



**నెల్లూరు, డిసెంబర్ 03 (సందేశం టైమ్స్):** నెల్లూరు జిల్లా కోవూరు అసెంబ్లీ పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం మునిపిపాలిటీ గుండా వెళ్లే జాతీయ రహదారి -67పై( చంచీలూరు నుంచి నెల్లూరు వరకు) లోడ్ బేరింగ్ పేవర్ బ్లాక్‌ల నిర్మాణం చేపట్టాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఛైర్మన్ సంతోష్‌కుమార్ యాదవ్‌ను ఢిల్లీలోని ఆయన ఛాంబర్‌లో కలుసుకుని ఇందుకు సంబంధించి వినతి అందజేశారు. బుచ్చిరెడ్డిపాలెం మునిసిపాలిటీ పరిధిలో ఎన్ హెచ్-67 (చంచీలూరు నుండి నెల్లూరు వరకు) సెక్షన్‌లో కి.మీ. 722.33 నుంచి కి.మీ 724.800 వరకు లోడ్ బేరింగ్ పేవర్ బ్లాక్‌ల నిర్మాణ పనులను తక్షణమే చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం బుచ్చిరెడ్డిపాలెం పట్టణ పరిధిలో ట్రాఫిక్ రద్దీ తీవ్రమైన సమస్యగా మారిందని, దీని కారణంగా తాత్కాలిక షెడ్‌లు, నెట్టుడుబండ్ల రూపంలో రోడ్డుపై ఆక్రమణలు పెరుగుతున్నాయన్నారు. వాహనాలను సక్రమంగా పార్కింగ్ చేయకపోవడం, పాదచారులకు సురక్షితమైన, ప్రత్యేక ఫుట్‌పాత్ లేకపోవడం సమస్యగా మారిందని వివరించారు. దాంతో ప్రజలకు అసౌకర్యంగా ఉండటంతో పాటు తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వెల్లడించారు.ఇటీవల రహదారి విస్తరణలో భాగంగా రహదారిపై ఉన్న ఆక్రమణలను తొలగించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ పరిధిలో జాతీయ రహదారి-67పై లోడ్ బేరింగ్ పేవర్ బ్లాక్‌ల నిర్మాణ పనులను చేపట్టాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన సంతోష్ కుమార్.. తప్పకుండా వినతులను పరిశీలించి బుచ్చిలో ట్రాఫిక్ నియంత్రణకు లోడ్ బేరింగ్ పేవర్ బ్లాక్స్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ఉప ముఖ్యమంత్రి గారూ, మీకు ఇది సబబు కాదు



అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల స్పందించారు. అన్నదమ్ముల్లా ఉంటున్న రెండు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేలా మాట్లాడటం ఉప ముఖ్యమంత్రిగా మీకు సబబు కాదని పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి ఆమె వ్యాఖ్యానించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. "కోనసీమ కొబ్బరికి తెలంగాణ ప్రజల దిష్టి తగిలిందంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడటం బాధాకరం. ఇలాంటి మాటలు ప్రజల మధ్య వైషమ్యాలను రెచ్చ గొట్టడమే. ఇది పవన్ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి. అన్నదమ్ముల్లాంటి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల మధ్య మళ్ళీ ప్రాంతీయ విద్వేషాలను నింపొద్దు" అని ఆమె పేర్కొన్నారు. శంకరగుప్తం డ్రెయిన్‌కు ఇరువైపులా గట్లు, డ్రెడ్జింగ్ నిర్మాణాలకు పట్టింపు లేకపోతే, సముద్రం నుంచి పైకొస్తున్న ఉప్పు నీళ్లతో లక్షల సంఖ్యలో చెట్లు కూలిపోయాయని, దీనికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేదని ఆమె ఆరోపించారు. దీనిని దిష్టి మీద రుద్దడం సరికాదని అన్నారు. "మూఢ నమ్మకాలను అడ్డంపెట్టుకుని ప్రజలను కించపరచడం ఉప ముఖ్యమంత్రిగా మీకు సబబు కాదు. కోనసీమ కొబ్బరిచెట్లుపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఉప్పునీటి ముప్పును తప్పించండి. కొబ్బరి రైతుల కష్టాలకు తక్షణ పరిష్కారం చూపండి. రూ.3,500 కోట్లు వెంటనే కేటాయించి పనులు మొదలు పెట్టండి" అని ఆమె పేర్కొన్నారు.

## జన సైనికులకు కీలక సూచనలు



నిర్మాణంపైనా, భవిష్యత్ కార్యాచరణపైనా పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ నియోజకవర్గం వరకు స్థానిక అవసరాలు, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ లక్ష్య సాధన కోసం గ్రామ స్థాయి నుంచి పార్టీ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పవన్ తెలిపారు. ప్రతి గ్రామంలో ఐదుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించాలని, వారు స్థానిక అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని చెప్పారు. ఇదే తరహాలో మండల, అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల స్థాయిలో కూడా కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పైలట్ ప్రాజెక్టుగా పిఠాపురంలో ఇప్పటికే ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని, దాని పనితీరును సమీక్షించి రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానాన్ని అమలు చేస్తామని వివరించారు. పార్టీ కమిటీల నియామకంలో మహిళలకు తప్పనిసరిగా ప్రాధాన్యం ఇవ్వాలని పవన్ స్పష్టం చేశారు. ఐదుగురు సభ్యుల కమిటీలో కనీసం ఒకరు, గరిష్ఠంగా ఇద్దరు వీర మహిళలు ఉండాలని, 11 మంది సభ్యుల కమిటీలో ముగ్గురికి స్థానం కల్పించాలని నిర్ణయించారు. పార్టీలో అంతర్గత వివాదాల పరిష్కారం కోసం కేంద్ర కార్యాలయం పర్యవేక్షణలో 11 మంది సభ్యులతో 'కాన్ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్' విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే భర్తీ అయిన నామినేటెడ్ పదవుల వివరాలను సమీక్షించిన పవన్, మిగిలిన పదవుల భర్తీలో కూటమి ధర్మాన్ని పాటిస్తూనే, పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వాలని సూచించారు.

## స్క్రబ్ టైఫస్ కేసుల నమోదుపై సీఎం సమీక్ష



**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ వ్యాధికి సంబంధించిన కేసుల నమోదుపై వైద్యారోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి సౌరభ్ గౌర్‌తో రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నిన్న సమీక్షించారు. ఇటీవల విజయనగరం జిల్లాలో స్క్రబ్ టైఫస్ బారిన పడి చందక రాజేశ్వరి అనే మహిళ మృతి చెందిన తరహా ఘటనలు మరెక్కడా జరగకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. చిగ్గర మైట్ తరహా కీటకాలు కుట్టడం వల్ల వచ్చే వ్యాధితో పాటు, ప్రమాదాన్ని ఏ విధంగా కట్టడి చేయాలనే దానిపై ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ క్రమంలో చందక రాజేశ్వరి మృతికి సంబంధించిన అంశాలను ముఖ్యమంత్రికి సౌరభ్ గౌర్ వివరించారు. విజయనగరానికి చెందిన రాజేశ్వరికి చిగ్గర్ మైట్ అనే కీటకం కుట్టిందని, దీంతో ముందుగా టైఫాయిడ్ చికిత్స అందించారని...ఆ తర్వాత రాపిడ్ టెస్ట్ ద్వారా స్క్రబ్ టైఫస్ పాజిటివ్ అని తేల్చారని సౌరభ్ గౌర్ సీఎంకు వివరించారు. విజయనగరం క్వాసీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆమె చనిపోయారని అధికారులు చెప్పారు. స్క్రబ్ టైఫస్ కేసులు, ఆ వ్యాధి లక్షణాలు, అలాగే వాటి వల్ల ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందనే అంశంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సీఎం సూచించారు.

### స్క్రబ్ టైఫస్ అంటువ్యాధి కాదు

ఓరింటియా సుసుగాముషి అనే బాక్టీరియా ద్వారా ఈ వ్యాధి సంక్రమిస్తుందని, ఇది అంటువ్యాధి కాదని అధికారులు స్పష్టం చేశారు. చిగ్గర మైట్స్ అనే కీటకాలు కుట్టడం ద్వారా ఈ వ్యాధి వస్తుందని, అధిక జ్వరం, చలి, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పులతోపాటు... మైట్ కుట్టిన తర్వాత పుండ్లు ఏర్పడడం వంటివి ఈ వ్యాధి లక్షణాలని ముఖ్యమంత్రికి తెలిపారు. సకాలంలో చికిత్స అందిస్తే, ఎటువంటి ఇబ్బంది ఉండదని అధికారులు చెప్పారు. ఈ ఏడాదిలో చిత్తూరు, కాకినాడ జిల్లాల్లో కేసులు నమోదు అయ్యాయని అధికారులు చెప్పారు.

## బారికేడ్ల స్థానంలో పూలకుండీలు

మూసివేస్తూ బారికేడ్లు పెట్టడం సరికాదన్నారు. ఇక్కడి ఏర్పాట్ల కంటే పింఛన్ల పంపిణీ కోసం తాను వెళ్తున్న గ్రామాల్లోనే ఏర్పాట్లు బాగున్నాయని సీఎం వ్యాఖ్యానించారు. సచివాలయానికి వచ్చే ప్రజలకు ఆహ్లాదకరమైన అనుభూతి కలిగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో అధికారులు వెంటనే స్పందించి సచివాలయం ఆవరణలోని బారికేడ్లను పూర్తిగా తొలగించారు. వాటి స్థానంలో అందమైన పూలకుండీలను ఏర్పాటు చేశారు.

## గంజాయి రౌడీమూకల దాడిలో మరణించిన పెంచలయ్య

### కుటుంబ సభ్యులను పరామర్శించిన: ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి





**నెల్లూరు రూరల్, డిసెంబర్ 03 (సందేశం టైమ్స్):** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సిపిఎం నాయకులతో కలసి ఆర్.డి.టి. కాలనీని సందర్శించారు. ఇటీవల కాలంలో ఆర్.డి.టి. కాలనీలో గంజాయికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ గంజాయి రౌడీల చేతుల్లో హత్యకు గురైన పెంచలయ్య కుటుంబానికి అన్ని రకాలుగా అండగా నిలచిన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, సిపిఎం నాయకులతో కలసి ఆ కుటుంబంతో ఏకాంత భేటీ అయ్యారు. పెంచలయ్య కుటుంబానికి సొంతంగా నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో రూ.10 లక్షల నగదు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అందజేశారు. పెంచలయ్య కుమారులు తాము ఐ.ఏ.యస్., ఐ.పి.యస్. కావాలని తమ నాన్న కోరిక అని, మాకు మీరు అండగా నిలిస్తే కష్టించి చదివి మా నాన్న కోరికను తీర్చి, సమాజానికి ఉపయోగపడతామని చెప్పారు. దీనితో తీవ్రంగా చలించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తన కుమార్తెలు హైందవి, వైష్ణవికి ఫోన్ చేసి, పెంచలయ్య ఇద్దరు కుమారుల బాధ్యత చెరొకరుచేపట్టాలని ఎమ్మెల్యే కోరారు.కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాటలకు స్పందించిన కుమార్తెలు హైందవి, వైష్ణవి ఫోన్ లో మాట్లాడుతూ ..ఇప్పటికే తాము కొంత మందిని చదివిస్తున్నామని, ఈ ఇద్దరి బిడ్డల ఉన్నత చదువుల బాధ్యతను తాము తీసుకుంటామని మాట ఇచ్చారు.పెంచలయ్య కుమారులు ఒకరు 9వ తరగతి, మరొకరు 5వ తరగతి చదువుతున్నారు. 10వ తరగతి వరకు వీరిద్దరికి ఉచితంగా చదువులు అందిస్తామని మాట ఇచ్చిన మైథిలి స్కూల్ యాజమాన్యానికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఆర్.డి.టి. కాలనీలో కొంత మేర కనీసవసతులు కల్పించామని, మరికొన్ని వసతుల కోసం వారం రోజుల్లో రూ.50 లక్షల నిధులు మంజూరు చేయిస్తామని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్థానిక ప్రజలకు మాట ఇచ్చారు. పెంచలయ్య గంజాయికి వ్యతిరేక పోరాటం భావితరాలకు స్ఫూర్తిని ఇచ్చిందని, పెంచలయ్య విగ్రహాన్ని కాలనీలో ఏర్పాటు చేస్తామని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చెప్పారు. పెంచలయ్యను చంపిన హంతకులకు కఠినంగా శిక్షలు పడేవిధంగా తనవంతు ప్రయత్నం తాను చేస్తానని మాట ఇచ్చారు.గంజాయి మూకలపై ఉక్కుపాదం మోపుతున్న చంద్రబాబు నాయుడు కు రాష్ట్ర ప్రజలు అండగా నిలబడాలని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. పెంచలయ్య కుటుంబానికి అండగా నిలిచిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి సిపిఎం నేత,మాజీ డిప్యూటి మేయర్ మాదాల వెంకటేశ్వర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వారి బిడ్డల చదువులకు అండగా నిలచిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కుమార్తెలకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## పటాన్‌చేరు ప్రాంతం ఆధ్యాత్మిక మహోత్సవంతో కళకళలాడింది...




**సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి డిసెంబర్ 03** ఈరోజు పటాన్ చేరు పట్టణ కేంద్రంలోని రాజబోయిన సంతోష్ యాదవ్ గురుస్వామి గారి సారథ్యంలో ఎంతో భక్తి పూర్వకంగా 18వ పడి పూజా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం శివనామస్మరణతో, భజనలతో, భక్తుల సందడితో కార్యక్రమ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. ఈ వేడుకకు పటాన్‌చేరు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీశైలం గారు హాజరై గురుస్వామి గారిని సన్మానించి, నిర్వహించిన పడి పూజకు అభినందనలు తెలియజేశారు.

## ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మన్నే పోచయ్యకు అవార్డు సన్మానం



**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 3డిసెంబర్ సంగారెడ్డి జిల్లా** ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఇవాళ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో అందోల్ నియోజకవర్గంలోని రాంసాన్‌పల్లి గ్రామానికి చెందిన జిల్లా వికలాంగుల వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నే పోచయ్య అవార్డు సన్మానం అందుకున్నారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘ పదాధికారుల ఆశీర్వాదంతో ఆయనకు ఈ సన్మానం లభించింది. వికలాంగుల సంక్షేమం కోసం పోచయ్య చేస్తున్న సేవలను కొనియాడుతూ కార్యక్రమంలో పలువురు అభినందనలు తెలిపారు.

## అందోల్‌లో హైస్కూల్లో ఉచిత కంటి వైద్య శిబిరం



**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 3డిసెంబర్** సంగారెడ్డి జిల్లా అందోలు ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు అంబేద్కర్ సంఘం యువజన నాయకులు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎందుకంటే శిబిరంలో విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. కాగా ఆరవ తరగతి చదువుతున్న మనీష్ అనే విద్యార్థికి కంటిచూపు సమస్య ఉండడంతో ఆ విద్యార్థికి చికిత్సలు నిర్వహించి అవసరమైన కంటి అద్దాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా తాలూకా లక్ష్మణ్ మాట్లాడుతూ ఎవరికి ఎలాంటి సమస్యలున్నా అంబేద్కర్ యువజన సంఘం తరఫున తాము ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయ్‌పూర్ వన్డేలో పరుగుల వరద - సిరీస్‌ను సమం చేసిన దక్షిణాఫ్రికా



**సందేశం టైమ్స్ :** తేదీ: డిసెంబర్ 3, 2025 వేదిక: షహీద్ వీర్ నారాయణ్ సింగ్ ఇంటర్నేషనల్ స్టేడియం, రాయ్‌పూర్ ఈరోజు జరిగిన రెండో వన్డేలో దక్షిణాఫ్రికా జట్టు భారత్‌పై 4 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించి, సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ముఖ్యాంశాలు: భారత్ ఇన్నింగ్స్: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 358 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఋతురాజ్ గైక్వాడ్ (105), విరాట్ కోహ్లీ (102) అద్భుత శతకాలతో చెలరేగగా, చివర్లో కేఎల్ రాహుల్ (66లి) మెరుపులు మెరిపించారు.దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: 359 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సఫారీలు 49.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించారు. కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్ (110) శతకంతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించగా, మాథ్యూ బ్రీట్జ్కే (68), డెవాల్డ్ బ్రెవిస్ (54) అర్ధశతకాలతో రాణించారు.ఫలితం:ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 4 వికెట్ల తేడాతో గెలుపొందింది.

## జంగారెడ్డిగూడెం మండలం రామచర్ల గూడెం వద్ద పోలీసులు తనిఖీలు హైవేపై నిలిచి ఉన్న వాహనాలలో డీజిల్ దొంగతనం



**జంగారెడ్డిగూడెం (సందేశం టైమ్స్)** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం రామ చర్ల గుడి వద్ద పోలీసులు తనిఖీలు చూసి వెనక్కి వెళ్ళిపోతున్న కారుని డ్రోన్ సహాయంతో గుర్తించి వెంబడించిన పోలీసులు కారులో ఉన్న వారిని డీజిల్ దొంగలగా గుర్తింపు హైవేలపై నిలిపి ఉంచిన వాహనాలలో డీజిల్ దొంగతనం చేస్తున్నట్లు విచారణలో వెల్లడి... ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 30 లీటర్ల లతో ఉన్న డీజిల్ డబ్బా , ఒక చాకు , మరికొన్ని ఖాళీ డబ్బులు స్వాధీనం.

# సైబర్ నేరాలకు ఇక స్వస్తి.. "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో ఆరు వారాల ప్రత్యేక

### సైబర్ జాగ్రుకత దివాస్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు.

### సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ఒక్కటే ముఖ్యమైన మార్గం.






**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 3డిసెంబర్** ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. సైబర్ నేరాలను నియంత్రించడానికి, ప్రజలలో సైబర్ భద్రతపై అవగాహన పెంచడానికి జిల్లా వ్యాప్తంగా సైబర్ జాగ్రుకత దివాస్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో ఆరు వారాల ప్రత్యేక కార్యచరణను రూపొందించడం జరిగిందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. 6-వారాల కార్యాచరణ:

మొదటి వారం: సైబర్ సారధి – సైబర్ హెల్ప్‌లైన్ 1930 ప్రాముఖ్యత: సైబర్ మోసానికి గురైనట్లయితే గోల్డెన్ హవర్ (మొదటి గంట లోపు / వీలైనంత తొందరగా) 1930 కు కాల్ చేసి సమాచారం అందించాలి.

రెండవ వారం: స్కామ్ సే బచావ్ – డిజిటల్ అరెస్ట్, లైంగిక బ్లాక్‌మెయిల్, సైబర్ స్లేవరీ.

మూడవ వారం: పైసా పైలమ్ – బిజినెస్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ (స్టాక్స్ బేస్డ్, టాస్క్ బేస్డ్), లోన్ ఫ్రాడ్, గిఫ్ట్ ఫర్డ్, అడ్వటైజమెంట్ ఫ్రాడ్, రివార్డ్స్ పాయింట్ ఫ్రాడ్.

నాల్గవ వారం: హర్ స్కీన్ సురక్షిత్ – మొబైల్, కంప్యూటర్ భద్రత: హాకింగ్, ఫేక్ యాప్, ఎపికె లింక్, బెట్టింగ్, గేమింగ్.

ఐదవ వారం: మేరా లాగ్-ఇన్ మేరా రూల్ – సురక్షిత పాస్‌వర్డ్‌లు మరియు లాగిన్ నియమాలు.

ఆరవ వారం: మహిళల రక్షణ పిల్లల సంరక్షణ: డేటింగ్ యాప్, సైబర్ బుల్లింగ్, సైబర్ స్టాకింగ్, మాట్రిమోనియాల ఫ్రాడ్స్, చైల్డ్ సెక్సుయల్ ఫ్రాడ్. ఇలాంటి అంశాలతో ప్రజల ముందుకు వెళ్ళి, సైబర్ మోసాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగానే ఈ రోజు తేది: 03.12.2025 నాడు సంగారెడ్డి పట్టణంలోని ఇస్టా కళాశాలలో సైబర్ సారధి – సైబర్ హెల్ప్‌లైన్ 1930 గురించి అవగాహన కల్పిస్తూ.., సైబర్ మోసానికి గురైనట్లయితే గోల్డెన్ హవర్ అనగా వీలైనంత తొందరగా 1930 కు కాల్ చేసి సమాచారం అందించాలని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ను వినిపించి కొత్త పద్ధతుల్లో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అనవసర లింక్ లను, , ఎపికె ఫైల్స్ ఓపెన్ చేసి, ఇబ్బందులకు గురి కావొద్దని అన్నారు. బ్యాంక్ అధికారులం అని, పోలీస్ అధికారులం అని, డిజిటల్ అరెస్ట్ అని, ప్రభుత్వ శాఖల పేరుతో వచ్చే స్కామ్ కాల్స్‌కు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ.., సైబర్ మోసం అని గుర్తించిన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కి ఫిర్యాదు చేయాలన్నారు.

## ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం.






**పెద్ద దోర్నాల సందేశం టైమ్స్ న్యూస్.** పెద్ద దోర్నాల మండలం దోర్నాలలో ఎమ్మార్సీ భవనంలో ప్రపంచ విబిన్న ప్రతిభావంతుల కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి బి. మస్తాన్ నాయక్ ఆధ్వర్యంలో ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగాఎం ఇ ఓ మస్తాన్ నాయక్, కొండలరావు లు మాట్లాడుతూ డిసెంబర్ 3వ తేదీన అంతర్జాతీయ ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు.వి భిన్న ప్రతిభావంతులు అద్భుతమైన ప్రతిభ దాగి ఉందని,ఆ ప్రతిభ ను వె లికిలి తీయడానికి ఉపాధ్యాయులు సమాజం కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతిభావంతుల సంక్షేమం కోసం ప్రభుత్వము విద్యా ఉద్యోగాలలో కల్పిస్తున్న సౌకర్యాలు,పథకాలను గురించి వివరించారు. విభిన్న ప్రతిభ హక్కుల శ్రేయస్సు సమాజంలో సమాన భాగస్వామ్యముపై అవగాహన అవసరమన్నారు. విభిన్న ప్రతిభావంతుల అక్కున చేర్చుకుని వారికి సేవలు కోరారు.ఈకార్యక్రమంలో ఎంఈఓ బి. మస్తాన్ నాయక్ 2 కొండలరావు చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి హెచ్ ఓ పటాన్ హబీబ్ ఖాన్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబ్బంది విబిన్న ప్రతిభావంతులు తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక ఆదాయ లక్ష్యాలను అధిగమించండి



**నంద్యాల, సందేశం టైమ్స్ డిసెంబరు 03** జిల్లాలో ప్రధాన ఆదాయ వనరులైన ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, రిజిస్ట్రేషన్, రవాణా విభాగాలకు కేటాయించిన వార్షిక లక్ష్యాలను వంద శాతం అధిగమించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. బుధవారం నంద్యాల కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఆదాయ వనరుల పెంపుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్ సహా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఆదాయం తెచ్చిపెట్టే శాఖల్లో వనరుల వినియోగం, పర్యవేక్షణ, లక్ష్య సాధనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కేటాయించిన లక్ష్యాన్ని అధిగమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చేపట్టిన అంశాలపై తరచూ సమీక్షలు నిర్వహించి లోపాలను గుర్తించి వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. ఎక్సైజ్ శాఖలో గత ఏప్రిల్ నుండి నవంబర్ మాసం వరకు నిర్ణయించిన 596.63 కోట్ల లక్ష్యాన్ని అధిగమించి 640.86 కోట్లు సాధించడమే కాకుండా 7.14 శాతం వృద్ధి రేటు నమోదు చేయడం జరిగిందన్నారు. మిగిలిన నెలల్లో కూడా ఈ వేగాన్ని కొనసాగించి ఆదాయం మరింత పెంచాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్‌కు సూచించారు. మైనింగ్ శాఖ పనితీరును పరిశీలించిన కలెక్టర్, వార్షిక లక్ష్యం 530 కోట్లు కాగా నవంబర్ వరకు కేవలం 143 కోట్లు మాత్రమే సాధించారని శాఖలో ఉన్న లోపాలను తక్షణం సరిచేయడంతో పాటు చెక్‌పోస్టులను బలోపేతం చేయాలన్నారు. జిల్లా యంత్రాంగం నుండి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని ఆదాయాన్ని పెంచి లక్ష్యాన్ని చేరుకునేందుకు మైనింగ్ శాఖ అధికారులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. కార్యకలాపాలు నిలిచిపోయిన 102 మైనింగ్ యూనిట్లను పునఃప్రారంభిస్తే ఆదాయ వనరులు సమకూరుతాయన్నారు. అలాగే వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్, రవాణా తదితర శాఖలకు కేటాయించిన వార్షిక లక్ష్యాలను గత ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటూ ఆదాయాలను వృద్ధి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదాయం సృష్టించే వనరులపై అధికారులు నిరంతర పర్యవేక్షణ సాగించాలని, లక్ష్యాల సాధనలో ఎట్టి రాజీ లేకుండా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



**నంద్యాల, సందేశం టైమ్స్ డిసెంబర్ 03:-** రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటుందని, ప్రతి గ్రామంలో రైతులకు అవసరమైన సేవలు రైతు సేవా కేంద్రాల ద్వారా సమయానికి అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం మీకోసం రైతన్న కార్యక్రమంలో భాగంగా నంద్యాల రూరల్ మండలంలోని పెద్దకొట్టాల గ్రామ రైతు సేవా కేంద్రంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రైతులతో కలిసి తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ నల్లజర్ల రైతు సేవ కేంద్రంలో మీకోసం రైతన్న వర్క్ షాప్ లో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశాన్ని ప్రత్యక్ష ప్రసారంగా వీక్షించారు. తదనంతరం కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రబీ సీజన్‌కు సంబంధించిన ఈ-క్రాప్ నమోదు విధానం, ఎరువుల లభ్యత మరియు సరఫరా నిర్వహణపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ప్రస్తావించిన సాగు సమస్యలు, భూ సంబంధిత ఇబ్బందులు, శాఖా సేవల ఆలస్యాలపై విపులంగా చర్చించి, అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార చర్యలు ప్రారంభించారు. రైతుల విజ్ఞప్తి మేరకు యూరియా ఎరువు తక్షణ సరఫరా కోసం వెంటనే ఆదేశాలిచ్చారు. విత్తనాలు, ఎరువులు, ఇన్‌పుట్లు, సాగు రుణాలు, పంట బీమా వంటి అన్ని రంగాల్లో రైతులకు పూర్తి స్థాయి సహాయాన్ని అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం వల్ల వాటి పరిష్కారం వేగవంతం అవుతుందని, 'మీకోసం రైతన్న' వంటి కార్యక్రమాలు గ్రామీణ వ్యవసాయ వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో పి ఏ సీ చైర్మన్ పగిడాల ప్రేమనాథ్ రెడ్డి, సర్పంచ్ కె. వెంకట రమణ, ఎంపీటీసీ కాలే నాగేశ్వరరావు, వీర కుమార్ రెడ్డి, నాలి మధుసూదన్, నాలి రాజేష్, గ్రామ వ్యవసాయ అధికారి కె. మురళీ మోహన్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణ లక్ష్యంగా ఉద్యమించాలి!



సందేశం టైమ్స్ మంచిర్యాల,డిసెంబర్ 03: బడుగు వర్గాల త్యాగాల కారణంగా వచ్చిన తెలంగాణలో దొరల రాజ్యం నడుస్తున్నదని వివిధ సంఘాల నేతలు పేర్కొన్నారు. బహుజన ఐక్యవేదిక అధ్వర్యంలో బుధవారం రోజున మంచిర్యాల పూలే భవన్ లో జరిగిన కాసోజు శ్రీకాంతాచారి 16వ వర్ధంతి సభలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం బడుగు వర్గాల ప్రజలే కోటి ఆశలతో ఉద్యమించారని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. వచ్చిన తెలంగాణ ఫలాలను దొరలు, పెత్తందారులే అనుభవిస్తున్నారని ఆరోపించారు. నాడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని నడుపుతున్న రాజకీయ నాయకులు విఫలమైన నేపథ్యంలోనే శ్రీకాంతాచారి తెగించి ప్రాణత్యాగానికి సిద్ధపడ్డాడని వారు తెలిపారు. అమరుడు శ్రీకాంతాచారికి, ఆయన కుటుంబ సభ్యులకూ నాటి పాలకులు సరైన విలువ ఇవ్వలేదని వారు తెలిపారు. బహుజన వర్గాలకు సమన్యాయం అందించే సామాజిక తెలంగాణ వస్తేనే వారి త్యాగాలకు సార్ధకత దక్కుతుందని వారు తెలిపారు. సెంటిమెంట్ అస్త్రంగా వాడుకున్న ఆధిపత్య వర్గాల వారు సామాజిక న్యాయ అజెండానుండి ప్రజల దృష్టిని మళ్లించారని వారు ఆరోపించారు. తెలంగాణలోని బడుగు బలహీన వర్గాలు పూలే అంబేద్కర్లు అందించిన సామాజిక న్యాయ పోరాటం ద్వారానే తమ హక్కులను సాధించగలరని తెలిపారు. సమాజంలో మెజార్టీ వర్గాలయిన బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాలకు సమన్యాయం అందించడానికి పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన ఐక్య వేదిక కన్వీనర్ కామిల్ల జయరావు, బీసీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, సామాజిక ఉద్యమకారులు షబ్బీర్ పాషా, అన్నం రమేష్, తాడూరి పోచన్న, కైలాసం, బుస్స యాదగిరి, వేముల వీరస్వామి, శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కీలక ఆదేశాలు: నామినేషన్ ఉపసంహారణలో ఒత్తిడి,ప్రలోభాలు వద్దు!






సందేశం టైమ్స్ సూర్యాపేట డిసెంబర్ 03: అభ్యర్థులను నామినేషన్ ఉపసంహారణలో ఎలాంటి ఒత్తిడికి ప్రలోభాలకు గురి చేయరాదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.కలెక్టరెట్ కార్యాలయం లోని వి.సి హాల్ లో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫి రెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత కింద నిర్వహించనున్న 8 మండలాల్లోని గ్రామ పంచాయతీ సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి నేటితో ఉపసంహారణ పూర్తి అవుతుందని పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటించాలని సూచించారు సర్వీస్ ఓటర్లకు ఎన్నికల నిర్వహణలో పాల్గొనే అధికారులకు,సపోర్టింగ్ స్టాప్ కు ఎన్నికలలో ఉపయోగించే వాహన డ్రైవర్లకు ఫారం 14 ద్వారా పోస్టల్ బ్యాలెట్ జారీ చేయాలని,వారి ఓటు ఉన్న సంబంధిత ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్ నందు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు పోస్టల్ బ్యాలెట్ పంపిణి ప్రక్రియ సాఫీగా పారదర్శకంగా నిర్వహించాలని ప్రతిరోజు ఉదయం,స్ట్రాంగ్ రూమ్ నుండి పోస్టల్ బ్యాలెట్ బాక్సులను,పోలీస్ స్ట్రాంగ్ రూమ్ నుండి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ కు పోలీస్ బందోబస్త్ తో తీసుకెళ్లాలని అక్కడ గ్రామ పంచాయతీల వారీగా బ్యాలెట్ బాక్స్ లను ఏర్పాటు చేసి అధికారులు,సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే లా అన్ని మౌళిక సదుపాయాలు ఏర్పాట్లు చేయాలని మరలా సాయంత్రం బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్ కి పోలీస్ ఎస్కార్ట్ తో తరలించి భద్ర పర్చలని సూచించారు.ఈ ప్రక్రియను మొత్తం వీడియో రికార్డ్ చేయాలని అన్నారు పోస్టల్ బ్యాలెట్ ఎలా ఉపయోగించాలో ఎంపీడీవో కార్యాలయంలోని ఫెసిలిటేషన్ సెంటర్ నందు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అన్నారు,మొదటి దశ లో జరిగే గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు,వార్డు సభ్యులకు నామినేషన్ల ఉపసంహరణ నేటి తో పూర్తవ్వడంతో పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటించాలని పోటీ చేసే అభ్యర్థులు ఆరుగురు కంటే ఎక్కువగా ఉంటే బ్యాలెట్ పేపర్లు ప్రింట్ చేయాల్సింది కాబట్టి తగ్గిన ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.పోటీ చేసే అభ్యర్థుల జాబితా ఖరారు అయిన తర్వాత అభ్యర్థులతో ఆర్ ఓ లు సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి మార్గదర్శకాలు ఎన్నికల ఖర్చుల నిర్వహణపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.మొదటి విడత,రెండో విడత నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగిందని ఇలాగే అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. అంతకుముందు అవినీతి నిరోధక శాఖ పోస్టర్ ను కలెక్టర్ అధికారులతో కలిసి,ఆవిష్కరించారు. ఈ వీడియో కాన్ఫ రెన్స్ లో జిల్లా ఎస్పీ క.నరసింహ,అదనపు కలెక్టర్ కే సీతారామారావు,జడ్పీ సి ఈ ఓ వివి అప్పారావు,డి పి ఓ యాదగిరి పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి శ్రీనివాస్,డిఎల్ పి ఓ నారాయణ రెడ్డి,తదితరులు ఈ వీడియో కాన్ఫ రెన్స్ కు హాజరైనారు.

# ఖమ్మం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం: ముగ్గురు యువకులు మృతి!




సందేశం టైమ్స్ ఖమ్మం జిల్లా, డిసెంబర్03: ఖమ్మం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది, అతి వేగం ముగ్గురు ప్రాణా లను బలి తీసుకుంది. సత్తుపల్లిలో బుధవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. సత్తు పల్లి మండలం కిష్టారంలో వేగంగా దూసుకువచ్చిన ఓ కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు మృతి చెందారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.కారు వేంగంగా వెళ్తూ.. అదుపుతప్పి హైవేపై డివైడర్ ను ఢీ కొట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడిక్కడే మృతి చెందారు. మృతులు చంద్రుగొండ నుంచి సత్తుపల్లిలోని జరుగుతున్న శు భకార్యానికి వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. మృతులు సత్తుపల్లి పట్టణం కొమ్మేపల్లి కాలనీకి చెందిన సిద్దేశీ జాయ్ (18), చంద్రుగొండకు చెందిన మర్సకట్ల శశి (12), షాదిక్ (16)గా గుర్తించారు. ఈ ఘటనలో తలారి అజయ్, ఇమ్రాన్ అనే యువకులకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను సత్తుపల్లి ఆసుపత్రికి తరలించారు. కారులో మొత్తం ఐదుగురు ప్రయాణం చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అతివేగమే రోడ్డు ప్రమాదానికి దారితీసిందని ప్రాథమికంగా నిర్ధారించారు. మృతదేహాలను పోస్టుమా ర్టం నిమిత్తం తరలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టా రు. అయితే ఐదుగురు కూడా మైనర్లు కావడంతో.. ఏమైనా మత్తులో డ్రైవింగ్ చేశారా..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రాహుల్, ప్రియాంకలకు ఆహ్వానం



సందేశం టైమ్స్ హైదరాబాద్, 03: ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి న్యూఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఎంపీ శ్రీమతి ప్రియాంక గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన ఉమ్మడి లక్ష్యాలను పంచుకుంటూ వారితో కీలక చర్చలు జరిపారు. హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 8, 9 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనాల్సిందిగా రాహుల్ గాంధీని, ప్రియాంక గాంధీని ముఖ్యమంత్రి సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధిని లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి అగ్రనేతలకు ముఖ్యమంత్రి వివరించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర ఎంపీలు, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌ఛార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో ఈనెల 4న సీఎం రేవంత్ రెడ్డి సభ



సందేశం టైమ్స్ ఆసిఫాబాద్, డిసెంబర్ 03: ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఈ నెల 4న జరగనున్న ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారని ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కొమరం భీం ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క తెలిపారు. ఈ సమావేశానికి కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రజలు, నాయకులు, కార్యకర్తలతో పాటు పార్లమెంట్ పరిధిలోని పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.


# ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం



చింతలపూడి (సందేశం టైమ్స్) ఏలూరు జిల్లా చింతలపూడి మండలం చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ వికలాంగ దినోత్సవంను డిసెంబర్ 3/12/2025 న ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఈక్వల్ అపర్చునిటీస్ సెల్/ఎనేబుల్ యూనిట్ ఆధ్వర్యంలో కన్వీనర్ డా. సయ్యద్ మిర్ హస్సిం గారి సమన్వయంతో చేపట్టారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. పీ. శ్రీనివాస రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ వికలాంగుల కోసం సమాన అవకాశాలు, గౌరవం, అందుబాటు వాతావరణం సృష్టించాల్సిన అవసరాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో కామర్స్ శాఖాధిపతి శ్రీ పి. రాజబాబు, ఇంగ్లీష్ శాఖాధిపతి శ్రీ బి. శ్రీనివాసరావు, బోటనీ శాఖాధిపతి డా. వి. మధన్ మోహన్‌రావు తదితర బోధన%–%బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. ప్రత్యేక ఆకర్షణగా, %×× దీ.జశీఎ%. కంప్యూటర్ అప్లికేషన్స్ విద్యార్థిని భిన్న సామర్థ్యాలున్న మిస్ జ్యోతికను కళాశాల తరపున సత్కరించారు. ఆమె అద్భుతమైన విద్యా ప్రగతి మరియు సహపాఠ్య కార్యక్రమాలలో చురుకైన పాత్రను గుర్తిస్తూ అభినందనలు తెలియజేశారు. విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నందుకు విద్యార్థినిని ప్రశంసించారు. కార్యక్రమం చివరిలో, కళాశాలలో వికలాంగ విద్యార్థుల కోసం మరింత అనుకూలమైన మరియు సమగ్ర వాతావరణాన్ని ఏర్పరచే దిశగా అందరూ ఏకగ్రీవంగా సంకల్పం వ్యక్తం చేశారు.

# దోర్నాల మండలం లోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతన్నా మీకోసం ప్రజా వేదిక నిర్వహించడం జరిగింది.




పెద్ద దోర్నాల సందేశం టైమ్స్ న్యూస్. పెద్ద దోర్నాల మండలం లోని అన్ని రైతు సేవా కేంద్రాలలో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సందేశాన్ని రైతులకు టీవీ ల ద్వారా చూపించి,రైతులకు వ్యవసాయం లాభసటిగా కావాలంటే పంచ సూత్రాల లక్యం నీటిభద్రత, డిమాండ్ ఆధారిత పంటలు,అగ్రిటెక్,ఫుడ్ ప్రాసీసింగ్, ప్రభుత్వం మద్దతూ గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం అవాలంబిస్తున్న పంటల సరళి,పంటల వివరాలు,గిట్టుబాటు ధరలు,భూసారా పరీక్షలు ద్వారా పంటల సాగు వివరాలు,సూక్ష్మ పోషకాల ప్రాముఖ్యత,ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు మండల వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్ వివరించారు. ప్రతి రైతు సేవా కేద్రం నందు రబీ 2025–26,ఖరీఫ్ 2026–27,రభి 2026–27 సమగ్ర కార్యచరణ ప్రణాళిక జి వి ఏ గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లోగ్రామ వ్యవసాయ సహాయకులు, పశుసంవర్ధక సహాయకులు,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చింతల నుండి మరిపాలెం గిరిజన గ్రామానికి వెళ్లాలంటే నరకయాతన.



పెద్ద దోర్నాల సందేశం టైమ్స్ న్యూస్. ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం లోని చింతల గిరిజన గ్రామము నుండి మర్రిపాలెం గిరిజన గ్రామానికి చెంచు గిరిజనులు వెళ్లాలంటే అరచేతుల ప్రాణం పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెంచు గిరిజనులు వాపోయారు.చింతల నుండి వెళ్లే రాళ్ల వాగు పైన గతంలో రాళ్లతో రివిట్మెంట్ చాప్టను నిర్మించారు.ఇటీవల తుఫాను వర్షానికి రాళ్ల వాగు పైన నిర్మించిన చాప్ట కొట్టుకపోయింది.రోడ్డంతా లోతైన గుంతలు ఏర్పడడంతో గుంతల రోడ్డులోఆటోలు, మోటార్ సైకిల్ లు, సైకిల్లు మర్రిపాలెంగిరిజన గ్రామానికి వెళ్లేందుకు అనేక అష్ట కష్టాలు పడుతూనరకయాతన అనుభవిస్తున్నామని చెంచు గిరిజలు వాపోయారు. ప్రభుత్వాలు మారిన,రాజకీయ నాయకులు వచ్చిన, అధికారులు మారిన,కొత్త అధికారులు వచ్చిన మాగోడు పట్టించుకున్న నాథుడు లేడని చెంచు గిరిజనులుబాధను ఎల్ల బుచ్చారు, గర్భిణీ స్త్రీలను చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నకు, దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు ఆటోలో తీసుకు వెళ్లాలంటే నరకయాతన అనుభవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని. గుంతల రోడ్డులో ఆటోలు మోటార్ బైకులు పడిపోయిన సంఘటనలు చాలా ఉన్నాయని గిరిజనులు బాధతో తెలిపారు. మరిపాలెం గిరిజన గ్రామానికి అధికారులు రావాలంటే రోడ్డు పరిస్థితి చూసి భయభ్రాంతులను చెందుతున్నారు అని గిరిజన మహిళలు వాపోయారు.చెంచు గిరిజనులు బాధ వెళ్ళబుచ్చారు.సంబంధిత రాజకీయ నాయకులు అధికారులు స్పందించి చింతల గిరిజన గ్రామము నుండి మరిపాలెం గిరిజన గ్రామానికి ఉన్న రోడ్డును రిపేర్ చేసి కొత్త రోడ్లు నిర్మించాలని చెంచు గిరిజన మహిళలు రాజకీయ నాయకులను అధికారులను కోరారు.

# అకడమిక్ ఇన్స్ట్రక్టర్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం.



పెద్ద దోర్నాల సందేశం టైమ్స్‌న్యూస్. దోర్నాల మండలంలో అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్ట్ లకు అర్హతగల అభ్యర్థులు దరఖాస్తులు పెట్టుకోవాలని మండల విద్యాశాఖధికారి బి. మస్తాన్ నాయక్ తెలిపారు.మండలంలో మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల మెయిన్,తిమ్మాపురం నందు ఒక ఎస్ జి టి పోస్ట్,మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల,బి.సి చిన్నగుడిపాడు నందు ఒక ఎస్ జి టి పోస్ట్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వై.చెర్లోపల్లి నందు ఒక స్కూల్ అసిస్టెంట్.(పి ఎస్)పోస్ట్ లకు అకాడమిక్ పిఎస్ ఇన్స్ట్రక్టర్ పోస్ట్ లను మంజూరు చేయడం జరిగింది.మెరిట్ ప్రాతిపతిక%శీ%గా,తాత్కాలిక పద్ధతిలోనియమించడం జరుగుతుంది.స్కూల్ అసిస్టెంట్ కు డిగ్రీ, బీఈడీతోపాటు టి ఈ టి అర్హత కలిగి ఉండాలి. సెకండరీ గ్రేడ్ టీచర్స్ ఇంటర్,డి ఈ డి తోపాటు టి ఈ టి అర్హత కలిగి ఉండాలి.సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు గౌరవ వేతనం క్రింద రూ. 10000/–స్కూల్ అసిస్టెన్స్ లకు రూ 12500/–ఇవ్వబడును.అర్హత గల అభ్యర్థులు అన్ని సర్టిఫికెట్స్ లతోపాటు తమ అప్లికేషన్స్ తేదీ 05.12.25.న సాయంత్రం 5.గంటలలోపు మండల విద్యాశాఖధికారి,దోర్నాల కార్యాలయం నందు ఇవ్వవలసినదిగాఎంఈఓ బి. మస్తాన్ నాయక్ బుధవారం

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times3-82, Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508206Gmail : sandeshamtimes@gmail.comWebsite: https://sandeshamtimes.comPublisher : MADDINENI NAGESWARA RAOAddress104, HILLS APARTMENT, Press (Name & Address)SUNDAY PRINTING PRESS3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH-522006